ఆంధ్రజ్యోతి

# ప్రతి విద్యార్థి పారిశ్రామికవేత్తగా ఎదగాలి

## ఐఐఎం విద్యార్థులతో పారిశ్రామికవేత్త కిషోర్




**విశాఖపట్నం, జూలై 23(ఆంధ్రజ్యోతి):** మేనేజ్‌మెంట్ కోర్సు చదివే ప్రతి విద్యార్థి పారిశ్రామికవేత్తగా తయారుకావాలని ఎంఆర్‌ఎల్ పోష్‌నెట్ ఎండీ కొత్తపల్లి కిషోర్ పిలుపునిచ్చారు. సోమవారం విశాఖ ఐఐఎం నాల్గవ బ్యాచ్‌లో చేరిన 105 మంది విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులలో ఆలోచనలు విస్తృతం కావాలంటే సొంత సంస్థలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ఫలితాలు వస్తాయన్నారు. ఒక కంపెనీలో చేరితే ఆలోచనలు పరిమితమవుతాయన్నారు. కంపెనీ ఏర్పాటు చేసే కొత్తలో ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నాలన్నారు. ఆధునిక యుగంలో విజయవంతమైన పారిశ్రామికవేత్తగా నిలదొక్కుకోవాలంటే ప్రధానంగా టెక్నాలజీ, లాభసాటి ఆలోచనలు ఉండాలన్నారు. బెంగళూరు ఐఐఎం ఆచార్యుడు రాజేంద్రభండారి మాట్లాడుతూ దేశంలో 20 రాష్ట్రాల నుంచి 105 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించామన్నారు. విశాఖ ఐఐఎం డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్ మాట్లాడుతూ విశాఖ ఎంతో ప్రాధాన్యత కలిగిన నగరమని పేర్కొన్నారు. విశాఖ ఐఐఎంలో మౌలిక వసతులు, అనుభవం కలిగిన టీచర్లు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కిశోర్‌ను సత్కరించారు.